విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 3, మార్చి 2025

నేడు శ్రీరామక్రిష్ణయ్య జయంతి

హాజరుకానున్న
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నిష్ణాతులైన ఇంజనీర్ స్వర్గీయ శ్రీరామక్రిష్ణయ్య జయంతిని సోమవారం అనంతపురం నగరంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ హాజరుకానున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు తల్లి విగ్రహం దగ్గర జరిగే శ్రీరామ కృష్ణయ్య జయంతి కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించాలని జాఫర్ కోరారు.

15న రాతిదూలం పోటీలు

విశాలాంధ్ర, యాడికి : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 15న రాతిదూలం పోటీలను జెసి ఫ్యామిలీ, భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, రెండవ బహుమతి, రూ.80 వేలు బియ్యం బాలు, మూడో బహుమతి రూ.60 వేలు రాచమల్లు నాగలింగేశ్వరరెడ్డి, నాలుగవ బహుమతి రూ.40 వేలు ఉమ్మడి పాల ప్రభాకర్ రెడ్డి, ఐదవ బహుమతి రూ.20వేలు చందగాని ధృవ నారాయణ, స్టాంపుల సూరి, ఆరవ బహుమతి రూ.10 వేలు పుట్లూరు సత్యనారాయణరెడ్డి అందజేయున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సిపిఐ కార్యకర్త ఆది రంగడు మృతి..

– సిపిఐ పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర, యాడికి : మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ అదిరంగడు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ సీనియర్ నాయకులు వీకే ప్రదీప్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య పేర్కొన్నారు. నాలుగు రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృత్యువుతో పోరాడి ఆదివారం ఉదయం మృతి చెందాడు. మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలోని ఆయన నివాసంలో ఆదివారం కామ్రేడ్ ఆదిరంగడు మృతికి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి సంతాపం తెలిపారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ కార్యకర్తగా కామ్రేడ్ ఆది రంగడు అనేక పోరాటాలు చేశారన్నారు. ఆది రంగడు లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఆదిరంగడు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, జూటూరు అబ్దుల్ రజాక్ సిరివెళ్ల రామయ్య, చారు గుండ్ల ఆంజనేయులు, పుట్లూరు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని కాపాడండి

గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర, ఉరవకొండ : పట్టణంలో గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కబ్జాకు పాల్పడే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక హరిజన హాస్టల్ స్థలం వద్ద గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు నిరసన తెలిపారు. ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మాట్లాడుతూ హరిజన విద్యార్థుల చదువు కోసం 1941లో ఏర్పాటుచేసిన స్థలంలో కొంత భాగాన్ని 1992లో అప్పటి ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి సహకారంతో ఇద్దరు వ్యక్తులు 1.04 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని రిజిస్ట్రేషన్ చేయించిన అధికారిపైన చేయించుకున్న వ్యక్తులపైన అధికారులు వెంటనే చర్యలు చేపట్టి హాస్టల్ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. 1941లో ఎంత భూమి ఉందో ఆ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్టల్ కమిటీ అసోసియేషన్ నాయకులు చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, పాల్తూరు ఆనంద్ రాజు, కోనాపురం ఎర్రిస్వామి, లత్తవరం చంద్రశేఖర, రామకృష్ణ, రమేష్, సోమశేఖర, ఆంజనేయులు దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు యాడికిలో టెంకాయల బహిరంగ వేలం

విశాలాంధ్ర, యాడికి : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 7 వ తేదీ నుండి 17వ తేదీ వరకు దేవాలయం వద్ద టెంకాయలు బ్రహ్మోత్సవాల సందర్భంగా 11 రోజులు మాత్రమే అమ్ముటకు నేడు మూడవ తేదీ బహిరంగ వేలాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి, గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణంలో ఉదయం 11 గంటలకి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం వేయబడునని, ఎవరైనా ఈ వేలంలో పాల్గొన్న వ్యక్తులు ముందుగా రూ.5 వేల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పనులు అనుసంధానం చేయండి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర, శింగనమల : సీపీఐ గ్రామ నూతన కమిటీ మహాసభల సందర్భంగా శింగనమల మండలంలోని జూలా కాలువ పి.జలాలపురం గ్రామాల్లో నూతన కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఉపాదిహామి పథకం పనులు వ్యవసాయానికి అనుసంధానంగా ఉండే పనులు కల్పించాలని, సమావేశాలలో కూలీలు, రైతులు సమస్యలను ,సమావేశం దృష్టికి తీసువచ్చారు, ఉపాధి హామీ పథకంలో అనేకమైన పనులు కల్పించడం జరుగుతున్నదని, వాటన్నింటిని రైతులకు ఉపయోగం పడే పనులు కల్పిస్తే కూలీల కలుపులు, సేద్యపు ఖర్చులు పంటల నూర్పిడి తదితర ఖర్చులు కలిసి వస్తే రైతులకు కాస్త ఉపశమనం కలిగించే అవకాశం ఉంటుందని, అందు కోసం అనేక సందర్భాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశామన్నారు. జూలా కాలువ సీపీఐ నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగా రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఆధెన్న, 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామని, పి.జలాలపురం సిపిఐ నూతన గ్రామ కమిటీ శాఖ కార్యదర్శిగా బాలిరెడ్డి, సహాయ కార్యదర్శిగా లింగారెడ్డి, 11 మంది గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, శివయ్య, రామకృష్ణ, నాగన్న, రాజప్ప లక్ష్మీనారాయణ, నారప్ప, శంకర, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

రంజాన్ మాసం వేళ మసీదుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తరాదు..

తాగునీరు, విద్యుత్‌కు అసౌకర్యం ఉండకూడదు
మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం
ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- అనంతపురం అర్బన్ : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని మసీదుల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరించబోతున్న ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం పరిధిలోని మసీదుల్లో ఉపవాస దీక్ష విరమణ, ప్రార్ధనల సమయాలలో విద్యుత్, వాటర్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 4 పంచాయతీలలో మసీదులలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉపవాస దీక్ష పరులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

వ్యవసాయంలో సాంకేతిక పరిష్కారాలు చూపడమే లక్ష్యం

అందుబాటులోకి ఆటోనమస్ ఏఐ పరికరం
క్రాఫ్ నౌ సీఈఓ మొహమ్మద్ కబీర్

విశాలాంధ్ర, కనేకల్లు, : వ్యవసాయంలో రైతులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సాంకేతిక పరిష్కారాలు చూపడం కోసమే ఏఐ టెక్నాలజీ ఆటో నమస్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని క్రాఫ్ నౌ వ్యవస్థాపకులు సీఈవో మహమ్మద్ కబీర్ అన్నారు. బెంగళూరులోని నెస్టో అభివృద్ధి చెందిన అగ్రిటెక్ స్టార్టప్ క్రాప్ని బృందం ఇటీవల కనేకల్ ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్శనలో వారు రైతులతో ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను అర్థం చేసుకున్నారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిష్కారాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూరైతులు చాలా కాలంగా సంప్రదాయ పద్ధతులపైనే ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని.. అనుకున్న సమయానికి వ్యాధులను గుర్తించ లేకపోవడం, రసాయనాల అధిక వినియోగం, మరియు కార్మికుల కొరత వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయి. క్రాప్ని బృందం వారి అభిప్రాయాలను సేకరించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సీడ్ టెక్నాలజీ అనే కొత్త పరికరాన్ని పరిచయం చేసింది.సీడ్ టెక్నాలజీ ఒక ఆటోనమస్ ఏ ఐ పరికరం, ఇది పంటల ఆరోగ్యాన్ని పరిశీలించి, వ్యాధులను ముందుగా గుర్తించి, వాటి తీవ్రతను అంచనా వేసి ఖచ్చితమైన చికిత్సలను సూచిస్తుంది. ఇది పంటకు అవసరమైన న్యూట్రిషన్, నీటి అవసరాలు, వాతావరణ మార్పులు తదితర అంశాలను విశ్లేషించగలదు. రైతులు దీన్ని ఉపయోగించడం వల్ల రసాయనాల వినియోగం తగ్గి, అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు.క్రాప్ని వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ, రైతులు తమ భూమి గురించి బాగా తెలుసుకుని వ్యవసాయాన్ని మరింత మెరుగుపరిచేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. వారి అవసరాలకు తగ్గట్టు ఏ ఐ పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం,అని తెలిపారు.క్రాప్ని బృందం రైతులతో మాట్లాడిన సమయంలో వారు ఏఐ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను ఆసక్తిగా స్వీకరించారు.

రైతుల నుండి వచ్చిన ప్రతిస్పందనల ఆధారంగా భవిష్యత్తులో మరింత మెరుగైన పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రారంభ పరిశోధనల ప్రకారం, క్రాప్ని పరిష్కారాలను రైతులు సమర్థవంతంగా ఉపయోగిస్తే 70-80 శాతం వరకు అధిక దిగుబడి సాధించవచ్చని అంచన వేస్తున్నారు.క్రాప్స్ మిషన్ కేవలం కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టడం మాత్రమే కాదు, రైతులకు నూతన పరిజ్ఞానం అందించి, వ్యవసాయాన్ని మరింత సుస్థిరంగా తీర్చిదిద్దడమే. కనేకల్ రైతులకు ఈ టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుందనే అంశాన్ని సమగ్రంగా అర్థం చేసుకుని, భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఈ నూతన పరిజ్ఞానం పరికరంతో వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించే దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు.

ఓబులాపురంలో ఘనంగా కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర.. డీ.హిరేహాల్ : మండలంలోని ఓబులాపురం గ్రామంలో ఆదివారం కురుబల ఆరాధ్యదైవం కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ హనుమంత రెడ్డి కాలువ భరత్ కరే గౌడ మంజునాథ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో హనుమత్ రెడ్డి మాట్లాడుతూ మేము ఏమి పని మొదలు పెట్టాలన్న కురుబల నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.. మంచి మనసున్న ఆలుమతస్తులు మన కురుబలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లాయర్ పంపాపతి, సిద్ది శివప్ప, కె మహేష్, దురుగప్ప, వన్నూర్ స్వామి, తిప్పేస్వామి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం జరుపుకోవాలి

విశాలాంధ్ర-నార్పల : ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతా వరణంలో రంజాన్ మాసం జరుపుకోవాలని ఎస్ఐ సాగర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఏమైనా సంఘటనలు జరిగితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, కోరారు. ఉపవాస దీక్షలకు పోలీసుశాఖ పక్షాన పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ తరావి నమాజ్ లు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.

మెడికల్ కార్మికుల ఖాతాల్లో పీఎఫ్ ఈఎస్ఐ జమ చేయాలి

- నిర్లక్ష్యం వహిస్తే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : నగరంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లాస్థాయి ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అదే విధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనిచేసే కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై దృష్టి కలెక్టర్ దృష్టి సారించాలని. ప్రతినెలా 1వ తేదీన వేతనం అందే విధంగా అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. కార్మికులపై పని ఒత్తిడి తగ్గించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో దీర్ఘకాలికంగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక సమస్యలపైన ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆందోళనలో భాగంగా 10వ తేదీన కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా,12న పిఎఫ్ ఆఫీస్ దగ్గర ధర్నా, 14వ తేదీన సూపరెంట్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 22-24, మూడు రోజుల పాటు జరగనున్న ఏఐటీయూసీ జిల్లా స్థాయి కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.శ్రీనివాసులు, మనోహర్, జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా ఆఫీస్ బేరర్లు శోభరాణి, శివ, లక్ష్మి, తేజస్విని పాల్గొన్నారు.

9వ విడదల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర -అనంతపురం అర్బన్ : అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి 9 నెలల్లో 50 మందికి 69 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు ఇచ్చామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 9వ విడత కింద ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లక్ష్మీ నగర్ కు చెందిన హనుమక్కకు రూ.36 వేలు, నాలుగవ రోడ్డుకు చెందిన రఫీద్దీన్ కి 2లక్షల 17వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే దగ్గుపాటి అందజేశారు. చెక్కులు అందుకున్న బాధితులు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గ పరిధిలో 50 మందికి 9 విడతల్లో 69 లక్షల 16వేల 183రూపాయలు సాయం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే నియోజకవర్గంలో బాధితులకు సాయం అందిస్తున్నారన్నారు రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నట్లు చెప్పారు. అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని.. వెంబర్ వైపు సంక్షేమ పథకాలు కూడా అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, బెస్ట్ సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుధిన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులకు సహకరించరాదని అధికారులకు బాబు నిర్దేశించడం తగదు

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : రాష్ట్రంలో వైసీపీ నాయకులకు ఎటువంటి పనులు చేయకూడదని బహిరంగంగా నిర్దేశించడం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వ్యాఖ్యానించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వైసీపీ నాయకులు మాజీ మంత్రి సాకే శైలజానాథ్, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎంగా రాజ్యాంగ బద్ధంగా ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడడం ప్రజా స్వామ్యానికి సిగ్గు చేటన్నారు. తక్షణం ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి మాట్లాడినట్లు దాఖలాలు లేదన్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూశారు. సాక్షాత్తూ అధికారుల సమావేశంలోనే దిశానిర్దేశం చేశా రన్నారు. చివరకు మా పార్టీకి ఓటు వేయని వారికి కూడా పథకాలు అందించాలని సూచించారని గుర్తు చేశారు. చంద్రబాబు, లోకేష్ రాజ్యాంగేతర శక్తులుగా మారుతు న్నారని, కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. ఇది ప్రజాస్వామ్యంలో తగదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని టీడీపీ కూటమికి చట్టం చుట్టం కాదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన ఉంటే అందరికీ మంచిదన్నారు.

చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర, యాడికి : వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదు సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. యాడికి మండల కేంద్రానికి చెందిన జయరాముడు ఇటీవల క్యాన్సర్ తో మృతి చెందాడు. 2002-2003 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.50 వేలు సేకరించారు. ఆ నగదుతో స్నేహితుని భార్యకు అందజేశారు.ఇందులో బాల్య మిత్రుల బృందం సభ్యులు బాబావలి రాజేంద్ర రమేష్ గురునాథ్ నారాయణస్వామి రఘు ప్రసాద్ సుదర్శన్ ఓబులేసు సూర్యనారాయణ కృష్ణమూర్తి మాబు సుభాని కిరణ్ ఇతర స్నేహితులు ఉన్నారు.మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్థులు అభినందించారు. ముందు తరం వారికి మీ స్నేహబంధం ఆర్థిక సహాయం స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా జయరాముడు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదపు అంచున విద్యార్థులు - రాళ్లు పడితే ప్రమాదమే..

విశాలాంధ్ర, కనేకల్ : కనేకల్ గ్రామంలోని కొండారెడ్డి ప్రభుత్వ పాఠశాల నందు గేటు గోడకు ఆనుకుని ఉన్న ఈ గోడ బీటలు తేలి కూలడానికి సిద్ధంగా ఉన్నది, ఈ ప్రభుత్వ పాఠశాల నందు చిన్నపిల్లలు చాలా మంది ఉన్నారు, పొరపాటున ఈ చీలికలు గా ఉన్న ఒక్క రాయి పిల్లల మీద పడిన లేదా పిల్లలు ఆ గోడ మీదకు ఎక్కిన ఆ గోడల నుండి ఒక రాయి అదుపుతప్పి పిల్లల మీద పడే అవకాశం ఉన్నది, ఈ గోడను ఎవరూ పట్టించుకోవడం లేదు అని ప్రజలు చెబుతున్నారు, ఒకవేళ ఈ గోడ నుండి ప్రమాదం పిల్లలకు జరిగిన దానికి ఎవరు బాధ్యులని పిల్లల తల్లితండ్రులు అడుగుతున్నారు, దీనికి వివరణ ఎంఈఓ గారిని అడగగా ఆ గోడ మా పరిధిలో లేదు ఆ గోడను ఆ ఇంటి వారే కట్టించాలని అంటున్నారు, ఈ గోడ ఎవరికి సంబంధం అంటున్నారు, ఇంకో పక్కన కూడా గోడలు పడిపోయినాయి, అందులో చెత్తా చెదారం నుండి విషపూరితమైన పురుగులు కూడా రావచ్చు కూడా, దానిని కూడా ఆలోచించాలి అధికారులు, గోడలను గురించి ఆలోచించి వెంటనే మరమ్మత్తులు చేయించాలని దానికి కారణం ప్రభుత్వ అధికారులదే బాధ్యత అని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు.

4న ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర -అనంతపురం అర్బన్ : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా అనంతపురం రూరల్ మండలం లోని కక్కలపల్లి పంచాయతీ పరిధిలో ఇంద్రజిత్ నగర్ నగర్)నందు మంగళవారం అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ముఖ్య అతిధి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.. 2024 ఎలక్షన్ సందర్భంగా సూపర్ 6 లో భాగంగా గ్రామాలలో 3 సెంట్లు. పట్టణాల్లో రెండు సెంట్లు. ఇంటి పట్టాలు ఇవ్వాలని అలాగే సుఖీభవ కింద వ్యవసాయానికి సంబంధించి నేటికీ ఒక రూపాయి జమకాలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి మహిళలకు ఉచిత బస్సు సంక్రాంతికి అని చెప్పి నేటికీ బస్సులు ఎక్కలేని పరిస్థితిలో వున్నారని తెలిపారు. బడికి పంపే ప్రతి మహిళకి ఎంత మంది పిల్లలుంటే వారి అందరికి తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి 15వేలు చొప్పున ఎంతమంది ఉంటే అంత మందికి జమచేస్తామన్న ప్రభుత్వం నేటికీ జమకాలేని పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ కి నెలకి 1500 రూపాయలు చేయూతనివ్వాల్సిన ప్రభుత్వం వారికి ఒట్టి చేతులు చూపుతుందన్నారు. నిరుద్యోగ యువతకి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ... ప్రతి నెల రూ. 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నా ప్రభుత్వం గాలిలో లెక్కలు వేస్తుందన్నారు. వాటిలో భాగంగానే ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ అంటూ దీపావళి రోజున ప్రత్యేకంగా దీపం పేరుతో విడుదలకు సన్నాహాలు చేసిందే తప్ప వారిలో నిజమైన పేదలకు అందలేదని విమర్శించారు. నేటికీ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికి కేంద్ర రాజకీయ నాయకులకు ఊడిగం చేస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి నేటికీ శున్యమన్నారు. ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి %ూ%. రామక్రిష్ణ,అనంతపురం రూరల్ మండల కార్యదర్శి %వీ%.రమేష్, సహాయ కార్యదర్శి నరేష్, మండల నాయకులు అక్కులన్న, గోవిందు, యుగంధర్ రెడ్డి, జి.పి.ఓబులేసు, తిరుపాల్ నాయక్, రెడ్డప్ప, కుల్లాయప్ప, మహేష్, వెంకట్రాముడు, వేణు, పాండు, విజయ్, రామాంజనేయులు, ఆదేప్ప తదితరులు పాల్గొన్నారు...

ఇళ్ల స్థలాల దరఖాస్తు స్వీకరణ..

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: సిపిఐ ఆద్వర్యంలో ఇంటి స్థలాల వినతి పత్రాల స్వీకరణ కార్యక్రమానికి గ్రామాలలో మంచి స్పందన వస్తున్నదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వై.ఎల్.రామాంజనేయులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని.. అందుకు సంబంధించిన వినతిపత్రాలను గిరిజన ప్రాంతాల్లో నివసించే వారి నుండి స్వీకరించి సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరుకు అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేసే వరకు ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కోకన్వీనర్ కృష్ణానాయక్, జిల్లా నాయకులు సాకే రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 3, మార్చి 2025

అధికారులు మారిన.. తీరుమారలేదు..!

నాలుగు నెలలు పూర్తి కావస్తున్నా బోర్డులో దర్శమనమిస్తున్న గత ఉప తహసీల్దార్ పేరు ..

విశాలాంధ్ర, కదిరి : ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన సమాచార హక్కు బోర్డులో ప్రజా సమాచార అధికారుల పేర్లను మార్చి కొత్త అధికారుల పేర్లను బోర్డులో పొందపరచాల్సి ఉన్నా ఇంతవరకు ఆ ధ్యాసే మరచిపోయారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వర్ ప్రసాద్ 2024 అక్టోబర్ 1వ తేదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుండి నేటి వరకు సమాచార హక్కు చట్టం బోర్డులో నేటికీ సమాచార అధికారిగా గతంలో ఇక్కడ పని చేసిన బాబు(డిప్యూటీ తహసిల్దార్) పేరు మార్పు చేయలేదంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం వద్ద సమాచార హక్కు చట్టం బోర్డులో తన పేరు మాత్రమే నింపి జిల్లా అధికారి పేరు లేకపోవడంతో పలువురు ఎంఈఓ పని తీరు పై ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మండలంలో పలు ప్రైవేట్ పాఠశాలలో నెల కొన్న సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన చర్యలు తీసుకోక పోవడంతో పలు అనుమానాలకు దారితీస్తోందని విద్యార్థి సంఘాల అభిప్రాయం. అధికారులు మారిన కొత్త అధికారుల పేర్లు.. సమాచార వివరాలు తెలిపే బోర్డుపై పొందుపరచ లేదు. ఇది ఎవరి నిర్లక్ష్యం.. సామాన్యులకు అందుబాటులో ఉంచాల్సిన వివరాలపై కనీస బాధ్యత కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని అధికారుల తీరుపై మండల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. సమాచార హక్కు చట్టం వచ్చి 20 ఏళ్లుకావస్తోంది. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తున్నారని చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికార్లుల్లో మార్పు వచ్చి సమాచార హక్కుచట్టం బోర్డులో కొత్త సమాచార అధికారి పేరు పొందుపరుస్తారో లేదో వేచిచూద్దాం.

చేనేతకు రాష్ట్ర బడ్జెట్‌లో తీరని అన్యాయం..

ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నారు అని, దాదాపుగా లక్ష మగ్గాలు పైగా కలిగి ఉండి ఐదు లక్షల పైగా కుటుంబాలు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు అని తెలిపారు. వ్యవసాయం తర్వాత అతి ఎక్కువ మందికి ఉపాధి చూపించే పరిశ్రమగా ఉన్నది అని, బడా పెట్టుబడిదారులకు పరిశ్రమ పెట్టుకుని 1000 నుండి రూ.10 వేల వరకు ఉపాధి కల్పిస్తారనే పేరుతో వారికి వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. లక్షల మందికి ఉపాధి చూపిస్తున్న చేనేత పరిశ్రమకు కేవలం బడ్జెట్లో 115.70 కోట్లు కేటాయించడం దారుణమని మండిపడ్డారు. చేనేత కార్మికులపై చిన్నచూపు చూస్తున్నారు అని మండిపడ్డారు. అదీ కాక త్రిఫ్ట్ ఫండ్‌కి 5 కోట్లు మాత్రమే చేనేత సహకార సంఘ సభ్యులకు మాత్రమే ఉపయోగ పడుతుందని, ఎన్‌సిడిసికి 5 కోట్లు యూనిటీ మాల్ 66 కోట్లు కేటాయించడం, చేనేత కార్మికుల దగ్గరకు వెళ్లదని తెలిపారు. ఇందులో కేవలం 5కోట్లు మాత్రమే చేనేత కార్మికులకు లబ్ధి కలుగు తుందని తెలిపారు. మిగిలిన 110 కోట్లు అలంకారప్రాయంగా ఉంది అని, నేతన్న నేస్తం రూ.24 వేల ఊసే లేకపోవడం దారుణం అన్నారు. 8 ఏళ్లుగా సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు, త్రిఫ్ట్ ఫండ్, మార్కెట్ ఇన్సెంటు బకాయి చెల్లించే ఊసే బడ్జెట్లో లేకపోవడం బాధాకరం అన్నారు. భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత చేనేతలకు ఇంత దారుణమైన బడ్జెట్ కనీవినీ ఎరుగమని బాధ వ్యక్తం చేశారు. చేనేత వస్త్రాలపై జిఎస్టి, రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నా మని నమ్మబలికి బడ్జెట్లో ఆ ఊసే లేదన్నారు. ఇంత దారుణమైన మోసం చేనేత కార్మికులు ఎన్నడూ ఊహించ లేదని తెలిపారు. నేతన్నల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే బడ్జెటు సవరించాలన్నారు.. బడ్జెట్‌పై చర్చించేందుకు కర్నూలు జిల్లాలో చేనేత కార్మిక సంఘం విస్తృత స్థాయి సమావేశం మార్చి 9వ తేదీకు కార్యక్రమం రూపొందిం చుకునేందుకు సమావేశం అవుతున్నట్లు తెలియజేశారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఐకమత్యంతో ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యమత్యంతో ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ధర్మవరం సీఎన్బి కార్యాలయంలో ప్రథమ కౌన్సిల్ మహాసభను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుండి మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫోన్ ద్వారా మహాసభకు శుభాకాంక్షలు తెలుపుతూ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. తదుపరి రాష్ట్ర అధ్యక్షులు కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి ఫోన్లో తీసుకొని వెళ్లగా, మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. పీఆర్‌సీపై ప్రభుత్వం తక్షణం జుడీసీఎల్ పే కమిషన్ ఏర్పాటు చేయాలని, ఆలస్యమైన దృష్ట్యా ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సరెండర్ లీవులను, జిపిఎఫ్ లోన్ల ఆర్థిక ప్రయోజనాలను తక్షణమే చెల్లించా లన్నారు, ఇకపోతే డిఏలు ఇప్పటికే మూడు పెండింగు ఉన్న దరిమెల ఉద్యోగి యొక్క మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఒక డీఏను తక్షణమే విడుదల చేయాలని తెలిపారు. సిపిఎస్ సమస్యను చరమ గీతం పాడాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాలల రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల పక్షాన నిలబడే ఏకైక సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ బాజీ, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేదార్నాథ్, ఐక్యవేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ, ఏపీ జిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆత్మ రెడ్డి, ఎంటి ఎస్, ఎస్ఎంఆర్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, అనంతపురం, కర్నూల్, నంద్యాల, కడప, చిత్తూర్ జిల్లాల అధ్యక్షులు గోపికృష్ణ,భంగి శ్రీధర్, నాగేంద్రప్ప ,రఘురామ నాయుడు, శివయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నేటి మహా ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మడకశిర : కలెక్టరేట్ ఎదుట సోమవారం జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, రాష్ట్ర రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.కాటమయ్య తెలిపారు. ఆదివారం స్థానిక పట్టణంలోని చౌటిపల్లిలో సిపిఐ కార్యదర్శి ఆర్‌జి పవిత్ర ఆధ్వర్యంలో సొంత ఇల్లు లేని పేదలందరి దగ్గర సిపిఐ నాయకులు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మరియు కాటమయ్య మాట్లాడుతూ 2024 గత ఎన్నికల సందర్భంగా హామీల వర్షం కురిపించిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి పేదల పాలిట కొరకరాని కొయ్యల తయారయ్యిందని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. సూపర్ సిక్స్‌లో భాగంగా గ్రామాలలో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు పట్టాలను పేదలకు ఇవ్వాలని.. రైతుకి సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా 15000 చొప్పున నేరుగా తల్లుల అకౌంట్‌లోకి జమ చేస్తామని చెప్పి శఠగోపం పెట్టారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు సంపద సృష్టించి నిరుద్యోగ యువతకి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాలు వచ్చేంతవరకు ప్రతి నిరుద్యోగికి ప్రతినెలా రూ.3 వేల నిరుద్యోగ భృతిని కల్పిస్తామని నమ్మబలికి.. ముఖ్యమంత్రి అయ్యాక సంపదను ఎలా సృష్టించాలో సంపాదించడం ఎలాగో తన చెవిలో చెప్పాలని నిరుద్యోగులను ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏనాడూ పాటుపడలేదని ప్రజా సేవను మరిచి ప్రధాని సేవను చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదురుగా మహా ధర్నాకు పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై మహాధర్నాని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం లో సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్‌జి పవిత్ర, రామాంజనేయులు, నాగేంద్ర, అక్కమ్మ, ప్రమీల, ధనుం జయ, శివమ్మ, నజరిన్, ముంతాజ్, ముబీనా, దేవీరమ్మ, వెంకటమ్మ, ముద్దక్క, గౌరమ్మ, శృతి, రత్నమ్మ, నాగజ్యోతి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పేదల ఇంటి స్థలాల ధర్నా విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామాలలో 3 సెంట్లు పట్టణాలలో 2 సెంట్లు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని లేపాక్షి సిపిఐ మండల కార్యదర్శి శివప్ప పేదలకు సిపిఐ కార్యకర్తలు నాయకులకు సూచించారు. ఆదివారం ఉదయం కంచి సముద్రం రోడ్డులోనే ఐదు కళ్ళ సదాశివ నగర్‌లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గౌతం కుమార్ నీలం రాజశేఖర్ రెడ్డి నగర ప్రజలు పాల్గొన్నారు.

‘ప్రైవేటు’ విద్యార్థులకూ తల్లికి వందనం..

- మహిళల ఆర్థిక అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ చదువుకున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింపజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్షమందికి పైగా మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందజేయను న్నామని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభించను న్నామన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. మహిళల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ చదుకున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేయనున్నట్లు వెల్లడించారు. ఇంట్లో ఎంతి మంది విద్యార్థులుంటే అందరికీ ఈ పథకం కింద ఏటా రూ.15 వేలు అందజేస్తామన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం హక్కు కల్పించారని, మహిళా యూనివర్శిటీని కూడా స్థాపించారని గుర్తు చేశారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో సీఎం చంద్రబాబునాయు పాలన సాగిస్తు న్నారన్నారు.

మహిళలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తే ఆయా కుటుంబాలతో పాటు సమాజం కూడా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పురుషుల ఆదాయంతో పాటు మహిళలు సంపాదిస్తే ఆ కుటుంబాలు ఎంతో ఉన్నతి స్థితికి చేరుకుంటాయన్నారు. టైలర్స్ కావాలంటూ ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, గార్మెంట్స్ యాజమా న్యానికి ధన్యవాదాలు తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన వారికి రూ.13 వేలకు పైగా వేతనంతో పాటు ఇంటెన్సివ్‌లు కూడా ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఇవ్వను న్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో పలు చోట్ల ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించే ఆలోచన ఉందన్నారు.

వైసీపీ వీడి 200 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ-పెనుకొండ: నియోజకవర్గం పరిధిలోని గోరంట్ల మేజర్ పంచాయతీకు చెందిన వైసిపి పార్టీ నాయకులు సర్పంచ్ సరోజ, నాగేనాయక్ వైసీపీ పార్టీ వీడి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సర్పంచ్‌తో పాటు మరో 200 కుటుంబాలు పార్టీలోకి చేరగా వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన సర్పంచ్ సరోజ, నాగేనాయక్ మాట్లాడుతూ గతంలో అనివార్య కారణాలవల్ల వైసిపి పార్టీలోకి చేరామని తిరిగి సొంత గూడు టిడిపిలోకి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నమ్మామన్నారు. గత వైసిపి ప్రభుత్వం పంచాయతీకి రావాల్సిన నిధులను పక్కదోవ పట్టించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలోనే గోరంట్ల మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గం నుండి భారీ చేరికలు ఉంటాయని చేతనైతే వైసీపీ పార్టీ నాయకులు ఆపుకోవాలని మంత్రి సవాల్ విసిరారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో కాదు ప్రజలంటూ జగన్‌పై మండిపడ్డారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి జ్యోతి బోనాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎర్రిస్వేపురం 26వ వార్డులో పెద్దమ్మతల్లి జ్యోతి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా, నిర్వహించుకున్నారు. తొలుత భక్తాదులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పెద్దమ్మ తల్లి జ్యోతి బోనాలు ఎర్రిస్వేపురం ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం లేనిదే ఏ కార్యక్రమం కూడా విజయవంతం కాదని వారు స్పష్టం చేశారు. కావున ప్రతి ఒక్కరూ దైవచింతనతో జీవితాన్ని సుఖవంతంగా గడపాలని తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ పరిధిలోని వాహనదారులందరూ కూడా వాహనాల నియమ నిబంధనలు, చట్టాన్ని తప్పక పాటించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కొనుటూరు గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం వాహనదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మార్చి 1వ తేదీ నుండి మోటార్ వాహనాల చట్టం అమలులోకి వచ్చిందని, జరిమానాల వివరాలను తెలియజేస్తూ హెల్మెట్ లేకపోతే వెయ్యి రూపాయలు, వాహనంలో వెనక కూర్చున్న వ్యక్తికి కూడా శిరస్రానం తప్పనిసరి అని లేనియెడల వెయ్యి రూపాయలు జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వేయి రూపాయలు, వాహనానికి బీమా లేకపోతే రూ. 1000 రూపాయలు, రెండోసారి పట్టుబడితే రూ.2 వేలు, శబ్దం/పొగా కాలుష్యం చేస్తే రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు, డేంజరస్ పార్కింగ్ వద్ద వాహనము ఉంచితే రూ.1500ల నుండి రూ.3వేల వరకు, ఓవర్ స్పీడ్ రేసింగ్ వెళితే రూ.5 వేలు, డేంజరస్ డ్రైవింగ్ చేస్తే రూ.10వేలు, మైనర్లు డ్రైవింగ్ చేస్తే రూ.వెయ్యి జరిమానా ఉంటుందన్నారు. ప్రయాణికులను రవాణా వాహనాలలో ఎక్కిస్తే మనిషికి 200 చొప్పున జరిమానా తప్పక విధిస్తామని తెలిపారు.

మానవ సేవ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మానవ సేవ అందరూ అలవర్చుకోవాలని ధర్మవరం మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు దండు వెంకటరాముడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గొట్లూరు అనాధశ్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దండు వెంకటరాముడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎంతో మంచి గుర్తింపు పొందారని, వారికి నివాళులర్పిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దండు వెంకటేష్, భువనేశ్వరి, వెన్నెల, పవన్ కుమార్, బాలాజీ, శ్రీదేవి, లలిత, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయమునకు పలువురు భక్తాదులు విరాళాన్ని కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ టీ ప్రభాకర్ అను భక్తుడు నూతనంగా నిర్మాణమవుతున్న శివాలయానికి రూ.10 వేలు విరాళంగా ఇచ్చారన్నారు. భక్తాదుల పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా సన్మానించామని తెలిపారు. ఇప్పటికే ఆలయం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అతి త్వరలో శివాలయం నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టుచీరల ప్రదర్శన కోసం రాష్ట్రపతి నుండి ఆహ్వానం

విశాలాంధ్ర-ధర్మవరం: న్యూఢిల్లీలోని ప్రెసిడెంట్ రాష్ట్రపతి భవన్ నుండి ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జుజారునాగరాజుకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనకు రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం అందడం సంతోషదాయకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేతను ప్రోత్సాహం కలిగించుటకు వివేదితకా అమృత్ మహోత్సవంలో భాగంగా మన ధర్మవరం పట్టుచీరల ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రదర్శనలో నాకు ఎక్స్పో నిర్వహణకు కూడా రావడం సంతోషదాయకం అని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ విందుకు కూడా తాను వెళ్లడం జరిగిందని, ఇది జీవితంలో మరుపురాని ఘటన అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో ధర్మవరం పట్టుచీరల ప్రత్యేకతలను తెలుపుట ఎంతో గొప్ప విషయము అని తెలిపారు. అంతేకాకుండా చేనేత కార్మికుల కష్టసుఖాలను కూడా తెలపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజారు నాగరాజు తో పాటు చిప్పల మార్కండేయ కూడా పాల్గొంటారని తెలిపారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే యువర్స్ ఫౌండేషన్ లక్ష్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర ,ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా మామిళ్ళ మాధవి లత ,మామిళ్ళ తులసి ప్రసాద్, కీర్తిశేషులు షీలా గంగమ్మ, కీర్తిశేషులు షీలా పెద్ద ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కీర్తిమాల ,షీలా నాగేంద్రలు వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం యువర్స్ కమిటీ వారు ఘనంగా వారిని సత్కరించారు. ఇటువంటి శిబిరాలకు దాతల సహాయ సహకారాలను మరువలేమని తెలిపారు. ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు (బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) న ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. నేత్ర జ్యోతి వైద్యులచే కంటి రోగులకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి 119 మంది రోగులు రాగా అందులో 42 మంది ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి గర్రె రమేష్ బాబు, పిఆర్వో రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్, చాంద్బాషా, సత్రశాల మల్లికార్జున, సికె.రామాంజి, మాజీ అధ్యక్షులు బండ్లపల్లి రంగనాథ్, రామచంద్ర గుప్తా ,జయంతి వినోద్ కుమార్, శివప్రసాద్, సికిందర్, బాలం ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువులోనే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో1993 - 94 సంవత్సరానికి చెందిన పదవ తరగతి క్లాస్మేట్స్ తన స్నేహితుని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జగరాజుపల్లి గ్రామానికి చెందిన గోపాల్ కుటుంబానికి తన స్నేహితులు ఆర్థిక భరోసా ఇచ్చారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న గోపాల్ కుటుంబం ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో చలించిన తన క్లాస్మేట్స్ అందరూ కలిసి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం కొత్తచెరువు హై స్కూల్ నందు గోపాల్ సంతాప సభ ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి గోపాల్ కుటుంబ సభ్యులను పిలిపించి లక్ష రూపాయలు అందించడంతో గోపాల్ కుటుంబ సభ్యులు 93-94. 10వ తరగతి క్లాస్ మీట్లకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విజయ్ కుమార్, భాస్కర్ నాయుడు, భాస్కర్, రోశయ్య, పండరినాథ్, రియాజ్, వెంకట్రాముడు,పనింద్ర తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోలాహలం మధ్య సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవం

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం చిన్న రథోత్సవ వేడుకలు వైభవంగా జరిగింది. స్వామివారిని దేవాలయం నుండి ఊరేగింపుగా తీసుకుని వచ్చి తూగు మంచం లో ప్రతిష్టాపన చేసి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. పురాతన ఆచారాల ప్రకారం ఆలయ అర్చకులు రథంగా హోమాన్ని చిన్న రథోత్సవానికి నిర్వహించి అనంతరం సిద్దేశ్వర స్వామిని మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకుని వచ్చి రంగురంగుల పూలతో అలంకరించిన చిన్న రథోత్సవంలో ప్రతిష్టాపన చేశారు. దేవదాయ శాఖ ఈవో బి.నరసింహరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, సీనియర్ నాయకులు కుమారస్వామి, జయ కుమార్, రామచంద్రప్ప, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఓంకార్ స్వామి, ఎస్సై ఇషాక్ బాషా, ఏఎస్ఐ రామాంజనేయులు గ్రామ ప్రముఖులను సన్మానం చేశారు. భక్తులు శివనామస్మరణ చేస్తూ చిన్న రథోత్సవాన్ని పాదుగట్టదాకా లాగారు. అరటి పండ్లు బొరుగులను రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ఇషాక్ భాషా, రాజకుల్లయప్ప, వీరేష్‌లు పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు. అన్నదానం చేశారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పుట్టపర్తి పట్టణంలోని శిల్పారామం నందు అర్బన్ సీఐ సునీత అధ్యక్షతన మహిళలకు, విద్యార్థులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం పుట్టపర్తి అర్బన్ సీఐ ఆధ్వర్యంలో మహిళలకు మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించే విధంగా విశ్రాంతి కోసం "హ్యాపీ అవర్స్" అనే కార్యక్రమాన్ని చేపట్టారు. సీఐ సునీత మాట్లాడుతూ సమాజంలో ఎక్కడైతే మహిళా సాధికారత సాధిస్తారో అక్కడే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మహిళా చట్టాలను 1 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్ బాల,బాలికల భద్రత చట్టాలపై (ప్రత్యేకంగా ఫోక్సో చట్టంపై)అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే హింసను, అఘాయిత్యాలను నిరోధించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఒకవేళ ఎక్కడైనా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసుల అత్యవసర నెంబర్ 1098 లేదా డయల్ 100 నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు మీకు అందుబాటులోకి వచ్చి సంరక్షిస్తారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, పోలీసు సిబ్బంది మంగలి, సునీత భాయ్, అంజలి, సులోచన పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు డీఎస్పీ హేమంత్‌కుమార్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లు అందరికీ డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఆదివారం ఆయన మాట్లాడుతూ జన జీవనానికి విఘాతం కలిగించిన, ఎవరైనా ఎలాంటి అవాజనీయ సంఘటనలకు పాల్పడిన, అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరేపించిన, లేదా వాటి యందు పాల్గొనినా కూడా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలనుఎవరైనా భయభ్రాంతులకు గురిచేసిన కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రెడ్డప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 3, మార్చి 2025

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

ఆటోను ఢీకొన్న కారు నలుగురు మృతి.. మృతులలో 6 నెలల చిన్నారి విద్య శ్రీ

విశాలాంధ్ర కూడేరు : కూడేరు.మండల పరిధిలోని అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై కమ్మూరు, స్కంద జాతీయ రహదారి పై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, ప్రమాద విషయం తెలుసుకున్న కూడేరు సిఐ రాజు తమ సిబ్బందితో హుటాహుటిన ప్రమాద స్థలములు కు చేరుకొని ప్రమాద విషయం పై ఆరాదీశారు, వెంటనే గాయాలు అయిన వారిని సిఐ రాజు తన సొంత వాహనం లో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులతో వెళుతున్న ఆటోను, ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో, ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు మృతి చెందినట్లు తెలిపారు,

కారులో ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి,ఆటోలో ప్రయాణిస్తున్న సరస్వతి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.ఆమె 6నెలల కుమార్తె విద్య శ్రీ చికిత్స పొందుతూమృతి చెందినట్లు సమాచారం. మృతురాలు సరస్వతి గార్లదిన్నె మండలం మర్తాడులో పుట్టినిల్లు నుండి వడి బియ్యం పోసుకొని మెట్టి నింటికి రాయంపల్లి గ్రామానికి బంధువులతో కలిసి ఆటోలు వెళుతుండగా ఈ ప్రమాదం అక్కడ ప్రజలు తెలియజేశారు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నీలమ్మ (50)

లోకేశ్వరమ్మ (45) మృతి చెందినట్లు కూడేరు సిఐ రాజు తెలిపారు, పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ రాజు విలేకరులు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో రాబోతున్న కూలీల సంక్షోభం

విశాలాంధ్ర, శింగనమల : మన రాష్ట్రంలో కూలీలు దొరకక సోమరిపోతులుగా మారుతుండగా కీలకరంగాలు ఇతర రాష్ట్రాల పని వాళ్ళ చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. ఉచితాలకు అలవాటు పడుతున్న తెలుగు ప్రజలు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే కాలంలో పని సంక్షోభం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు కీలక రంగాల్లో ఇతర రాష్ట్రాల ప్రజలు పాతుకుపోయారని, ఇది ఇలాగే కొనసాగితే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల లైన బీహార్ కూలీలు ఇటుక బట్టి నుండి, వరినాట్లు, పత్తి ఏరే దాకా అన్ని రకాల కూలి పనులు చేస్తున్నారు. ఒరిస్సా వలస కూలీలు అన్ని రకాల కార్మికులుగా వంటకాల తయారీదారులుగా చేస్తున్నారు. రాజస్థాన్ వాళ్లు టీ స్టాల్, హెూటల్, సానిటరీ షాప్‌ల నిర్వహణ చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ వాళ్లు టైల్స్ వేసే పని నుండి పెయింటింగ్, అన్ని రకాల ఇంటి లోపలి అలంకరణలు చేస్తున్నారు. కేరళ వాళ్లు ఇంగ్లీష్ బోధించు టీచర్లు గా పని చేస్తున్నారు.

కర్ణాటక వాళ్లు భవన నిర్మాణ కూలీలు గా పని చేస్తున్నారు.ఇలా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు. తెలుగు రాష్ట్రాల వాళ్లు మాత్రం మందు,మాంసం ఎవడు పంచుతాడు ఎవడు ఎక్కువ డబ్బులు ఇస్తాడు, అంటూ పూటకో జెండా చేతిలో పట్టుకుని తెలిసిన పనిని, చేతిలో ఉన్న వృత్తినీ వదిలేసి సమయాన్ని వృధా చేస్తూ ఉచితాలకు, వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

ఇది ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ సంపదను గణనీయ భాగం ఇతర రాష్ట్ర ప్రజలు తీసుకు పోతే మన వాళ్ళు దివాలా స్థితికి వస్తారు. వారు పని చేసే అలవాటు వర్క్ కల్చర్ కూడా మర్చి పోతారు. ఆ తరువాత పని చేస్తామన్నా ఎవరూ పని ఇవ్వని పరిస్థితి వస్తుంది. ఇది రాబోయే కాలంలో ఏపీ, లో పని చేసే వారిని (లేబర్ ని) సంక్షోభ స్థితికి నెట్టి వేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పని నుండి పెద్ద పని వరకు ఇతర రాష్ట్రాల కూలీలేనిమగ్నమై పోతున్నారు, మన రాష్ట్ర ప్రజల స్థితిగతులు కారుమరయ్యే పరిస్థితులు నెలకొన్నాయని నిపుణులు భావిస్తున్నారు.

మల సముద్రంలో 12 కుటుంబాలు టీడీపీలోకి

విశాలాంధ్ర-పెనుకొండ : గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీలో 12 కుటుంబాలు డి.భాస్కర్ రెడ్డి. గోపాల్ రెడ్డి.ఎల్ భాస్కర్ రెడ్డి. గురుప్రసాద్ రెడ్డి.ప్రకాశ్ రెడ్డి, శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సి.రామకృష్ణ, హెచ్ నారాయణ, ఉతప్ప వైసిపి పార్టీ వీడి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు, వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలోనే మా మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి జ్యోతి బోనాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్సికేపురం 26వ వార్డులో పెద్దమ్మతల్లి జ్యోతి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా, నిర్వహించుకున్నారు. తొలుత భక్తాదులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పెద్దమ్మ తల్లి జ్యోతి బోనాలు ఎల్సికేపురం ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం లేనిదే ఏ కార్యక్రమం కూడా విజయవంతం కాదని వారు స్పష్టం చేశారు. కావున ప్రతి ఒక్కరూ దైవచింతనతో జీవితాన్ని సుఖవంతంగా గడపాలని తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ పరిధిలోని వాహనదారు లందరూ కూడా వాహనాల నియమ నిబంధనలు, చట్టాన్ని తప్పక పాటించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కొనుటూరు గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం వాహనదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మార్చి 1వ తేదీ నుండి మోటార్ వాహనాల చట్టం అమలులోకి వచ్చిందని, జరిమానాల వివరాలను తెలియజేస్తూ హెల్మెట్ లేకపోతే వెయ్యి రూపాయలు, వాహనంలో వెనక కూర్చున్న వ్యక్తికి కూడా శిరస్త్రానం తప్పనిసరి అని లేనియెడల వెయ్యి రూపాయలు జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వేయి రూపాయలు, వాహనానికి బీమా లేకపోతే రూ. 1000 రూపాయలు, రెండోసారి పట్టుబడితే రూ.2 వేలు, శబ్దం/పొగా కాలుష్యం చేస్తే రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు, డేంజరస్ పార్కింగ్ వద్ద వాహనము ఉంచితే రూ.1500ల నుండి రూ.3వేల వరకు, ఓవర్ స్పీడ్ రేసింగ్ వెళితే రూ.5 వేలు, డేంజరస్ డ్రైవింగ్ చేస్తే రూ.10వేలు, మైనర్లు డ్రైవింగ్ చేస్తే రూ.వెయ్యి జరిమానా ఉంటుందన్నారు. ప్రయాణికు లను రవాణా వాహనాలలో ఎక్కిస్తే మనిషికి 200 చొప్పున జరిమానా తప్పక విధిస్తామని తెలిపారు.

వ్యవసాయంలో సాంకేతిక పరిష్కారాలు చూపడమే లక్ష్యం

అందుబాటులోకి ఆటోనమస్ ఏఐ పరికరం

క్రాఫ్ నౌ సీఈఓ మొహమ్మద్ కబీర్

విశాలాంధ్ర, కనేకల్లు, : వ్యవసాయంలో రైతులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సాంకేతిక పరిష్కారాలు చూపడం కోసమే ఏఐ టెక్నాలజీ ఆటో నమస్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని క్రాఫ్ నౌ వ్యవస్థాపకులు సీఈవో మహమ్మద్ కబీర్ అన్నారు. బెంగళూరులోని నెస్టో అభివృద్ధి చెందిన అగ్రిటెక్ స్టార్టప్ కాప్ని బృందం ఇటీవల కనేకల్ ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్శనలో వారు రైతులతో ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను అర్థం చేసుకున్నారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిష్కారాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూరైతులు చాలా కాలంగా సంప్రదాయ పద్ధతులపైనే ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని.. అనుకున్న సమయానికి వ్యాధులను గుర్తించ లేకపోవడం, రసాయనాల అధిక వినియోగం, మరియు కార్మికుల కొరత వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయి. క్రాప్ని బృందం వారి అభిప్రాయాలను సేకరించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సీడ్ టెక్నాలజీ అనే కొత్త పరికరాన్ని పరిచయం చేసింది.సీడ్ టెక్నాలజీ ఒక ఆటోనమస్ ఏ ఐ పరికరం, ఇది పంటల ఆరోగ్యాన్ని పరిశీలించి, వ్యాధులను ముందుగా గుర్తించి, వాటి తీవ్రతను అంచనా వేసి ఖచ్చితమైన చికిత్సలను సూచిస్తుంది. ఇది పంటకు అవసరమైన న్యూట్రిషన్, నీటి అవసరాలు, వాతావరణ మార్పులు తదితర అంశాలను విశ్లేషించగలదు. రైతులు దీన్ని ఉపయోగించడం వల్ల రసాయనాల వినియోగం తగ్గి, అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు.క్రాప్ను వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ, రైతులు తమ భూమి గురించి బాగా తెలుసుకుని వ్యవసాయాన్ని మరింత మెరుగుపరిచేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. వారి అవసరాలకు తగ్గట్టు ఏ ఐ పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం,అని తెలిపారు.క్రాప్ని బృందం రైతులతో మాట్లాడిన సమయంలో వారు ఏఐ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను ఆసక్తిగా స్వీకరించారు.

రైతుల నుండి వచ్చిన ప్రతిస్పందనల ఆధారంగా భవిష్యత్తులో మరింత మెరుగైన పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రారంభ పరిశోధనల ప్రకారం, క్రాప్ని పరిష్కారాలను రైతులు సమర్థవంతంగా ఉపయోగిస్తే 70-80 శాతం వరకు అధిక దిగుబడి సాధించవచ్చని అంచన వేస్తున్నారు.క్రాప్స్ మిషన్ కేవలం కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టడం మాత్రమే కాదు, రైతులకు నూతన పరిజ్ఞానం అందించి, వ్యవసాయాన్ని మరింత సుస్థిరంగా తీర్చిదిద్దడమే. కనేకల్ రైతులకు ఈ టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుందనే అంశాన్ని సమగ్రంగా అర్థం చేసుకుని, భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఈ నూతన పరిజ్ఞానం పరికరంతో వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించే దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు.

ఉత్సాహంగా స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర, యాడికి: స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉరకలెత్తే ఉత్సాహం మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగస్వామి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా తమ లక్ష్యాలను సాధించే విధంగా విద్యనభ్యసించాలని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ చాలా అవసరమని తెలిపారు. కరస్పాండెంట్ ఎంజె లారెన్స్ బాబు మాట్లాడుతూ ఉత్తమ క్రమశిక్షణకు, ఉత్తమ ఫలితాలకు నిదర్శనంగా స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులు రాణిస్తుండటం అభినందించదగ్గ విషయమని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం ఎనలేనిదని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ.కార్యక్రమంలో డాక్టర్ అయేషాఅలీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, జూటూరు అబ్దుల్ రజాక్, పాల్గొన్నారు.

సారా స్థావరంపై ఎక్సైజ్ దాడులు

విశాలాంధ్ర-బత్తలపల్లి : నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ధర్మవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రమణి నేతృత్వంలో ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని బత్తలపల్లి మండలంలో డి.చెర్లోపల్లి క్రాస్ వద్ద దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా విక్రయిస్తున్న చిన్న కుల్లాయప్ప నాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై చాంద్ బాషా, సిబ్బంది ఓబిరెడ్డి, సుధాకరరెడ్డి, సునీత, చంద్ర, రఘురామ్ పాల్గొన్నారు. అక్రమ నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి నిందితులను పట్టుకోవడం ద్వారా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఎక్సైజ్ శాఖ కృషి చేస్తుందని ఇన్స్పెక్టర్ చంద్రమణి తెలిపారు.

మెడికల్ కార్మికుల ఖాతాల్లో పీఎఫ్ ఈఎస్ఐ జమ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : నగరంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లాస్థాయి ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అదే విధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనిచేసే కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై దృష్టి కలెక్టర్ దృష్టి సారించాలని. ప్రతినెలా 1వ తేదీన వేతనం అందే విధంగా అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. కార్మికులపై పని ఒత్తిడి తగ్గించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో దీర్ఘకాలికంగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శిం చారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక సమస్యలపైన ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆందోళనలో భాగంగా 10వ తేదీన కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా,12న పిఎఫ్ ఆఫీస్ దగ్గర ధర్నా, 14వ తేదీన సూపరెంట్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 22-24, మూడు రోజుల పాటు జరగనున్న ఏఐటీయూసీ జిల్లా స్థాయి కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.శ్రీనివాసులు, మనోహర్, జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా ఆఫీస్ బేరర్లు శోభరాణి, శివ, లక్ష్మి, తేజస్విని పాల్గొన్నారు.

మానవ సేవ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మానవ సేవ అందరూ అలవర్చుకోవాలని ధర్మవరం మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు దండు వెంకటరాముడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గొట్లూరు అనాథశ్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దండు వెంకటరాముడు సాగునీటి సంఘం అధ్యక్షుడి గా ఉన్నప్పుడు ఎంతో మంచి గుర్తింపు పొందారని, వారికి నివాళులర్పిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దండు వెంకటేష్, భువనేశ్వరి, వెన్నెల, పవన్ కుమార్, బాలాజీ, శ్రీదేవి, లలిత, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయమునకు పలువురు భక్తాదులు విరాళాన్ని కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ టీ ప్రభాకర్ అను భక్తుడు నూతనంగా నిర్మాణమవుతున్న శివాలయానికి రూ.10 వేలు విరాళంగా ఇచ్చారన్నారు. భక్తాదుల పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా సన్మానించామని తెలిపారు. ఇప్పటికే ఆలయం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అతి త్వరలో శివాలయం నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టుచీరల ప్రదర్శన కోసం రాష్ట్రపతి నుండి ఆహ్వానం

విశాలాంధ్ర-ధర్మవరం: న్యూఢిల్లీలోని ప్రెసిడెంట్ రాష్ట్రపతి భవన్ నుండి ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జుజారునాగ రాజుకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనకు రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం అందడం సంతోషదాయకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేతను ప్రోత్సాహం కలిగించుటకు వివేదితకా అమృత్ మహెూత్సవంలో భాగంగా మన ధర్మవరం పట్టుచీరల ప్రదర్శన ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రదర్శనలో నాకు ఎక్స్పో నిర్వహణకు కూడా రావడం సంతోషదాయకం అని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ విందుకు కూడా తాను వెళ్లడం జరిగిందని, ఇది జీవితంలో మరుపురాని ఘటన అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో ధర్మవరం పట్టుచీరల ప్రత్యేకతలను తెలుపుట ఎంతో గొప్ప విషయము అని తెలిపారు. అంతేకాకుండా చేనేత కార్మికుల కష్టసుఖాలను కూడా తెలపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజారు నాగరాజు తో పాటు చిప్పల మార్కండేయ కూడా పాల్గొంటారని తెలిపారు.

రౌడీ షీటర్లకు డీఎస్పీ హేమంత్‌కుమార్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లు అందరికీ డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఆదివారం ఆయన మాట్లాడుతూ జన జీవనానికి విఘాతం కలిగించిన, ఎవరైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన, అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరేపించిన, లేదా వాటి యందు పాల్గొనినా కూడా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అదేవిధంగా ప్రజలనుఎవరైనా భయభ్రాంతులకు గురిచేసిన కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రెడ్డప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

వీరచారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని గుడిబండ, మోపురుగుండ్లు, జవనడుకు గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ తండ్రి స్వర్గీయ శ్రీ వీరనారాయణ చివరి కోరికతో వీర చారిటబుల్ సర్వీసెస్ తరుపున మారుమూల గ్రామాల్లో ప్రతి నెలా వైద్యసేవలు అందించనున్నట్లు మారుమూల గ్రామాలలో ప్రతినెల వైద్య సేవ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన,సిస్టర్ మోక్షిత, శ్రీరామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించండి..

పరిటాల శ్రీరామ్‌కు ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మదనపల్లి నుండి ధర్మవరం వెళ్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడైపోయిన విద్యుత్ పోల్స్, విద్యుత్ లైన్లు మార్చాలని, లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వీధులలో మరికొన్ని అదనపు విద్యుత్ పోల్సు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటి సమస్యను సైతం పరిష్కరించాలని, గాండ్లవారిపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి, వలిమిచెర్లోపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి లింక్ రోడ్ సౌకర్యం కల్పించాలని వినతులు ఇచ్చారు. వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని శ్రీరాం హామీ ఇచ్చారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పుట్టపర్తి పట్టణంలోని శిల్పారామం నందు అర్బన్ సీఐ సునీత అధ్యక్షతన మహిళలకు, విద్యార్థులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం పుట్టపర్తి అర్బన్ సీఐ ఆధ్వర్యంలో మహిళలకు మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించే విధంగా విశ్రాంతి కోసం "హ్యాపీ అవర్స్" అనే కార్యక్రమాన్ని చేపట్టారు. సిఐ సునీత మాట్లాడుతూ సమాజంలో ఎక్కడైతే మహిళా సాధికారత సాధిస్తారో అక్కడే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మహిళా చట్టాలను 1 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్ బాల,బాలికల భద్రత చట్టాలపై (ప్రత్యేకంగా ఫోక్సో చట్టంపై)అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే హింసను, అఘాయిత్యాలను నిరోధించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఒకవేళ ఎక్కడైనా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసుల అత్యవసర నెంబర్ 1098 లేదా డయల్ 100 నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు మీకు అందుబాటులోకి వచ్చి సంరక్షిస్తారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, పోలీసు సిబ్బంది మంగలి, సునీత భాయ్, అంజలి, సులోచన పాల్గొన్నారు.